**అందని ద్రాక్షపళ్ళు పుల్లన, తనతో ప్రేమాడితే అది లోకాతీతమైన ప్రణయం లేకపోతే సిగ్గులేని శృంగారమని చీదరింపు— మనిషి మనసువేసే కోతిగంతులు చిత్తగించండి!**

శ్రీనివాసమూర్తి కసలు ఆ పెళ్ళికి వెళ్ళాలని లేదు. అక్కడికొచ్చే వాళ్ళలో కొంతమంది వేసుకునే సూటు ఖరీదు చెయ్యదు తన ఉద్యోగం. కార్ల చప్పుళ్ళూ, పట్టు చీరెల రెపరెపలూ, సూట్ల గరగరలు.... పెళ్ళికొడుక్కి మూడు లక్షలు కట్నం. అది తన లోకం కాదు. తను వెళ్తే 'హలో వచ్చావా?' అని ఆనందపడిపోయే వాడూ లేడు. రాకపోతే "అయ్యో! ఎంత పని చేశారండీ?," అని విచారించే వాడూ లేడు. "ఫ్యాక్టరీ స్టాఫ్ వచ్చారా?" అనే అతి సార్వజనీనమైన ప్రశ్నకి, 'ఆఁ,' అని జవాబు రావాలంటే కనీసం వందమందయినా హాజరవాలి. అఫ్ కోర్స్, తొంభై తొమ్మిదయినా ఫరవాలేదు.

అందుకే శ్రీనివాసమూర్తి తను నూరోవాడిగానే మిగిలిపోదామనుకున్నాడు. అయితే తోటి గుమాస్తాలు రెక్కపుచ్చుకుని "రావోయ్ నాయనా! అలా సరదాగా వెళ్ళొద్దాం. ప్రస్తుతం నువ్వు స్వతంత్ర పౌరుడివే నాయెను. యింటి దగ్గర ఎక్స్‌ప్లనేషన్లూ గట్రా యిచ్చుకోవలసిన అవసరంకూడా లేదుగదా. మా భాభీ వంశోద్ధారకుడితో తిరిగి వచ్చేదాకా: ఎందుకు అలా ఊఁహ్ తొందరపడిపోతావు?" అంటూ బలవంతాన లాక్కెడుతున్నప్పుడు వాళ్ళతో తన భావాలేవీ చెప్పలేకపోయాడు. మౌనంగా బుద్ధిమంతుడిలా వాళ్ళని అనుసరించాడు.

పెళ్ళి పందిరంతా కన్నుల పండువుగా అలంకరించబడి వుంది. ఒక ప్రక్కనించి గ్రామఫోన్ రికార్డులు వూదరగొడుతున్నాయి. మరో పక్కని కార్లగేర్ల చప్పుళ్ళూ, హారన్ మోతలూ, హాయ్‌లూ, హల్లోలూ, హౌడీడీలూ వగైరా అంతా చిన్న చిన్న గ్రూప్స్ కింద విడిపోయి కబుర్లు చెప్పుకుంటున్నారు. అసలు పెళ్ళి గొడవ ఎవరికీ పట్టినట్లు లేదు-పురోహితుడికి తప్ప.

జనంలోంచి దారిచేసుకుని మెల్లిగా కొంచెం ముందుకు సాగారు మూర్తీ అండ్ కంపెనీ. దూరంగా ఎక్కడో కనిపిస్తున్నాయి ఖాళీ కుర్చీలు ఎండ మావుల్లా పక్షి తలకాయ తప్ప మరేదీ కనిపించని అర్జునుళ్ళలా వెదుతోంటే ఆపి ఎవరో వాళ్ళ చేతిలో అక్షింతలు వుంచారు. నడుస్తూ వుండగానే 'మాంగల్యం తంతునానేన' వినిపించింది. ఆ మంత్రం తరువాత జరిగేది ఏమిటో ప్రతి తెలుగు సినిమా ప్రేక్షకుడిలాగే మూర్తి మరియూ మిత్రులకు తెలుసు. అంచేత సర్దుకుని అక్కడే ఎలాగో కుర్చీలమధ్య యిరుక్కుని నిలబడ్డారు.

భజంత్రీలు మంగళసూత్రం మ్యూజిక్ వాయించారు. ముందున్న వాళ్ళ చేతులు గబగబ గాల్లో ఆడాయి. అక్షింతలు విసురుతూ, శ్రీనివాసమూర్తి కూడా యాంత్రికంగా జబ్బ సత్తువంతా వుపయోగించి విసిరాడు. అక్షింతలు పంచే పెద్దమనిషి ఇంకా అడంగు చేరుకోలేదు. శ్రీనివాసమూర్తి మరియు మిత్రులు విసిరిన అక్షింతలు బందరు తూటాల్లా వెళ్ళి ఆయనకే కొట్టుకున్నాయి. వెనకనున్న వాళ్ళు విసిరినవి కొన్ని శ్రీనివాసమూర్తి మీదా పడ్డాయి.

జనమంతా నవ్వడంతో తల పైకెత్తాడు శ్రీనివాసమూర్తి. మంగళసూత్రం కట్టేశారు. సరే, మళ్ళీ మరొక్కమాటు కట్టినట్లు నటించండి" అంటూ ప్రాధేయపడుతున్నాడు కాబోలు ఫొటోగ్రాఫరు. పెళ్ళికూతురు తల ఎత్తింది. పెళ్ళికొడుకు ఆమె మొహానికి అడ్డం రాకుండా ఒక ప్రక్కగా నిల్చుని మంగళ సూత్రం కడుతూన్నట్లు అభినయిస్తూ కెమేరాకేసి మొహంపెట్టాడు.

మొత్తానికి "క్లిక్" మనిపించాడు ఫొటోగ్రాఫరు ఆ ఫ్లాష్‌లైటు వెల్తురులోనే చూశాడు శ్రీనివాసమూర్తి ఆ అమ్మాయిని. చూడగానే ఆశ్చర్యపోయాడు. "అరె" అనేశాడు బిగ్గరగా. వెంటనే చప్పున "సారీ, సర్" అని తను తొక్కిన కాలు సొంతదారుడికి క్షమాపణ చెప్పుకుని సర్దుకున్నాడు – "ఏంటి గురూ?" అంటూ అతని స్నేహితుడు అతనికేసి తిరిగేలోగా.

"అరె" అనుకున్నాడు శ్రీనివాసమూర్తి ఈసారి పైకి వినబడకుండా.

"పెళ్ళికూతురు ఈ అమ్మాయా? భలే వుందే?" అనుకున్నాడు మళ్ళీ.

మూడు లక్షల కట్నంతో వెదుతోన్న అమ్మాయంటే ఏ అందాళ్ళమ్మో అనుకున్నాడు. లక్ష్మీదేవికి కోడలు సరస్వతితో పడదంటారు. కానీ యిక్కడ అత్తా కోడళ్ళకే కాక తోటికోడళ్ళకుకూడా మంచి సఖ్యత వున్నట్లుంది. సరస్వతీ, రతీదేవి చెట్టపట్టాలేసుకుని ప్రకాశిస్తున్నారు ఆ అమ్మాయి మొహంలో

ఈ అమ్మాయెవరోగాని తనకి తెలుసు. క్షణంలో శ్రీనివాసమూర్తికి ఆ అమ్మాయితో తన పరిచయం 'ఎనౌన్స్' చేసి ఓ మెట్టు పైకి ఎదుగుదామనే ప్రలోభం పుట్టుకొచ్చింది.

ఎంత ఆలోచించినా అంతు చిక్కడం లేదు. గమ్మత్తుగా వుందే.... యింత బాగా తెలిసిన మనిషి ఎవరో జ్ఞాపకం రాకపోవడం ఏంటి? ఏ మనస్తత్వ శాస్త్రవేత్తనయినా సంప్రదిస్తే!

శ్రీనివాసమూర్తికి కడుపులో సన్నని మంట ప్రారంభమైంది. ఇదో న్యూసెన్సు. రెండేళ్ళక్రితం తను ఎపెండిసైటిస్ ఆపరేషన్ చేయించుకున్నప్పటి నించీ.... ఆపరేషన్.... ఎపెండిసైటిస్.... ఉస్మానియా జనరల్ హాస్పిటల్.... గుడ్‌గాడ్.... మెడికల్ స్టూడెంట్ లావణ్యా తను ఇప్పుడు చూస్తోంది! అతని కడుపుమంట గుండెల్లోకి పాకింది. తనకి లావణ్య తెలుసునని ఎవరికీ చెప్పబుద్ధి కాలేదు. తను ఇంత కాలంగా "ట్రెజర్" చేస్తోన్న "మెమోరీ" లావణ్య!


అగ్నిహోత్రం చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారు. దంపతులు. పురోహితుడు లావణ్య కాలి బొటన వ్రేల్ని తొక్కమన్నాడులావుంది అతన్ని. అంత గట్టిగా తొక్కుతాడేం?! తన "టర్న్" వచ్చినప్పుడు లావణ్య ఎంత "గ్రేస్‌ఫుల్"గా నొక్కుతోంది. ఆ గ్రేస్....అదే....అదే లావణ్యని యితర్లనించి వేరుచేస్తోంది.

ఆ రోజు........ఆ రోజు తను బెడ్‌లో పడుకుని వున్నాడు. బిలబిలమంటూ దిగారో ట్రూప్, తన పొట్టని పట్టుకుని నొక్కడం ప్రారంభించారు.

"ఓ - వ్హాట్ ఎ బ్యూటిఫుల్ కేస్"

"హావ్వ నైస్‌లీ డెవలెప్డ్"

"ఏయ్, వండర్‌ఫుల్.... యు విల్ నెవర్ ఫైండ్ సచ్ ఎ లవ్‌లీ కేస్ ఆఫ్ ఎపెండిసైటిస్.... కమాన్ లుక్.... ప్రెస్ హియర్...." తన ప్రాణం కడబట్టిపోతోంది. అయినా ఈ తద్దినం భరించక తప్పదు. కళ్ళు మూసుకుని పక్కకి తిరిగాడు.



# బొమ్మా బొరుసూ

ఎమ్.హెచ్.వి. సుబ్బారావు

"సీమ్స్ టు బి ఎ వెరి ఎక్యూట్ కేస్ ఆఫ్ ఎపెండిసైటిస్ సర్ ఈయనకి ఇప్పుడే ఆపరేట్ చేస్తారా?" అని అడిగిందో అమ్మాయి.

తను కళ్ళు తెరిచి చూశాడు. పొద్దుటి నించీ కనీసం ఓ వందమంది స్టూడెంట్స్ తనని చూసివుంటారు. తన బాధ "బ్యూటిఫుల్" "వండర్‌ఫుల్" "ఫైన్"గా కనిపించకుండా "ఎక్యూట్"గా కనిపిస్తోన్న మొదటి స్టూడెంట్ ఈమె.

"మూడు లక్షల కట్నం పట్టుకొస్తోంది. చేతిలో ఓ మెడికల్ డిగ్రీవుంది. యింకా మొగుడితో ఏం కాపరం చేస్తుందోయ్, ఈవిడగారు!! అన్నాడు వెనకనించి మోచేత్తో పొడుస్తూ కంపెనీలో ఒకరు.

"ఒరేయ్, ఫూలిష్‌గా వాక్కు. ఓ ఆడదాన్ని నిస్సహాయ పరిస్థితిలో తప్ప

# సుభాషితాలు

సుఖాలు వికసిత కుసుమాలతో సమానము. వాటిని కోసి ఒక చోట రాశిపోస్తే అవి వాడి, వలిగి వశిస్తాయి. —యంగ్

* * *

పడినవాడికంటే, పడిలేచేవాడు గొప్పవాడు. ఎందుకంటే వాడు గోతులు చూశాడు.

—ఎమర్సన్

సేకరణ : ఆలూరి కాశీకాప్రసాద్

* * *

ఒకేసారి పెద్ద మొత్తంలో "మంచిని" చేద్దామని ఎదురు చూసే మనిషి ఎప్పుడూ కొంత మంచిని కూడా చేయలేడు.

—సామ్యూల్ జాన్సన్

* * *

పేరు, ప్రతిష్ట కావాలనే ఉద్దేశంతో చేసే దానం, దానమే కాదు. —హబ్బిన్

* * *

ఒక సమర్థవంతమైన మనిషి వెనుక చాలా మంది సమర్థులైన మనుషు లుంటారు.

—ఒక చైనా సామెత

* * *

అవకాశం లేకపోతే ఉన్న సామర్థ్యానికి ఎక్కువ విలువ ఉండదు. —ప్రేడ్

* * *

యుద్ధానికి పోమ్మనికాని, పెండ్లి చేసుకోమనిగాని ఎవరికీ సలహా ఇవ్వకూడదు.

* * *

ఒక పావురం కాకులతో కలిసి ఉన్నప్పుడు దాని రెక్కలు తెల్లగానే ఉంటాయి. కాని దాని హృదయం నల్ల బడుతుంది.

—ఒక జర్మన్ సామెత

* * *

ఒక విజ్ఞానవంతుని పెన్నులోని సిరా. యుద్ధరంగంలోని వైనికుని రక్తం కంటె గొప్పది.

—మహమ్మద్

* * *

మనిషి జీవితంలో విషాదకరమైనవి రెండు- ఒకటి ఉన్న కోరిక ఏమిటో తెలుసుకోలేకపోవటం. రెండు ఉన్నకోరికను తెలుసుకోవటం.

—జార్జి బెర్నార్డ్‌షా

సేకరణ : పి. జయకుమారి

కాపరం చేయించలేవా నువ్వు. సిగ్గు లేదురా అలా మాట్లాడ్డానికి? అసలా అమ్మాయి...." అంటూ ఆగిపోయాడు శ్రీనివాసమూర్తి. అవును, లావణ్యని గురించి వ్యక్తిగతంగా మాట్లాడేందుకు తనెవరని?

ఫ్రెండ్ తెల్లబోయాడు. "యిలా హఠాత్తుగా జంటిల్మన్ అయిపోయాడేంటి వీడు? నిన్నటి దాకా తనతో రోడ్డు మీద అమ్మాయిల్ని అల్లరి చేసినవాడు?....

వసంతం కుండలోంచి వుంగరం తీయిస్తున్నారు వధూవరుల్తో. అయినవాళ్ళంతా అటు కొందరూ, ఇటు కొందరూ చేరి హుషారు ఇస్తున్నారు ఇద్దరికీ "అబ్బ!" అంటూ బాధగా చేయి బైటికి తీసేసింది లావణ్య.

"మొరటుగా గిల్లి వుంటాడు ఫూల్" అనుకున్నాడు శ్రీనివాసమూర్తి. అతనికి ఒళ్ళు మండుతోంది. అందాన్ని ఆరాధించడం తెలిసుండాలి. లావణ్యకి ఘోరమైన అన్యాయం జరుగుతున్నందుకు అతని అంతరాత్మ బాధగా మూలిగింది.

లావణ్య రోజూవచ్చి తనని పరీక్ష చేసేది. ఎంతో ఆత్మీయంగా అడిగి తెలుసుకుంటూ వుండేది తన స్థితి. ఎప్పటికప్పుడు తను వుండేది స్పెషల్ వార్డ్‌లో కావడం వల్లా, తను కొంచెం "ఎడ్యుకేటెడ్" కావడంవల్లా తనతో బాతాఖానీ వేసుకుర్చుంటూ వుండేది. తన మనసులోలావణ్య అంటే అభిమానంతోపాటు ఆశలు కూడా పెరిగిపోతున్నాయి. అప్పుడే తను ఎం. ఏ. గోల్డ్ మెడల్‌తో ప్యాసై ఐ. ఏ. యస్. కు చదవాలనుకుంటున్నాడు. తను ఎందుకు లావణ్యకు "ప్రపోజ్" చెయ్యకూడదు?

లావణ్య "యింత" ధనవంతుడి కూతురని తనకి ఆనాడు తెలీదు. నిరాడంబరంగా ప్రవర్తించే లావణ్యని చూస్తే తనే కాదు ఎవ్వరూ అలా అనుకోరు.

ఓ రోజు తనే చాలా ప్రీప్లాన్డ్‌గా, తెలివిగా సంభాషణని కట్నాల సమస్యవైపు మళ్ళించాడు.

"ఇప్పుడు మీరే వున్నారనుకోండి. ఈనాడు మీరు ఏ పురుషుడితోనయినా సమానంగా నెలకి నాలుగంకెల జీతం తెచ్చుకోగలరు. అయినా మీ పెళ్ళి చేయాలంటే మీ నాన్నగారికి కట్నం ఇవ్వక తప్పదుగదా! అందునా మీకు తగినవాణ్ణి, మీకంటే ఓ పైమెట్టు వాణ్ణి తేవాలంటే ఎంత కట్నం ధారపోయాలో వూహించుకోండి. అలాంటప్పుడు ఈ చదువులవల్ల మన సామాజిక స్థితిని మనం దాటిపోలేం గదా! నష్టమేగాని లాభమేవుంది చెప్పండి" అన్నాడు లావణ్య మొహంలోకే చూస్తూ రెస్పాన్స్‌కోసం.

లావణ్య చిలిపిగా నవ్వుతూ "మాబాగా చెప్పారు. ఈ మాటే మా నాన్నగారితో చెబితే వినిపించుకోరే! బాబ్బాబు, మీరైనా ఎవరన్నా కాస్త యోగ్యుణ్ణి చౌకలో వెదికి పెడుదురూ పుణ్యం వుంటుంది....... సీ యూ...." అంటూ వెళ్ళిపోయింది.

లావణ్య సిగ్గుపడి వెళ్ళిపోయిందని అనుకున్నాడు తను. లావణ్య తనకిఅందని మాని పండేమీ కాదని అర్థం అవుతోనే వుంది. భయంలేదు. ఇక లావణ్యని ప్రేమించడం మొదలెట్టొచ్చు.

మర్నాడు లావణ్య "రౌండ్స్"కి వచ్చినప్పుడు ఏం మాట్లాడితే అందంగా వుంటుందో ఓ పాతిక డైలాగులు పేర్చి కూర్చి పెట్టుకున్నాడు. ఆ రోజు తను గాలిలో తేలిపోతూ నిద్రపోయాడు.

ఆ రాత్రి కలలో తనూ, లావణ్య ఎగ్జిబిషన్‌కి వెళ్ళి 'జయింట్‌వ్హీల్' ఎక్కారు. జయింట్‌వ్హీల్ పైకి వెళ్ళిపోయి క్రిందకి దిగడం ప్రారంభించినప్పుడు లావణ్య విహ్వల దృక్కులతో తన భుజంపై తల ఆన్చి వేలగా తన కళ్ళల్లోకి చూసింది. నెహ్రూ పార్క్‌కి తీసికెళ్ళి సింహాల మధ్యకి ఆమెని హీరోలా నడిపించు కెళ్ళాడు. లావణ్య బెదురు బెదుగ్గా తన్ని అనుకుని కౌగిలించుకున్నట్లు నడుస్తూంటే తను కాలరెత్తుకుని సింహాల మధ్యనించి ఆబిడ్స్ రోడ్డులో నడిచినట్లు నడుచుకుంటూ వెళ్ళాడు.

తెల్లారి లేచినప్పటినించీ తన కళ్ళు లావణ్య కోసమే వెదకడం ప్రారంభించాయి. స్టూడెంట్స్ వచ్చి వెళ్ళే టైం అయింది. లావణ్యరాలేదు. వరసగా నాలుగు రోజులు లావణ్యరాలేదు. అయిదోరోజు లావణ్య వచ్చిందో లేదో తెలీదు. ఎందుకంటే తనని ఆ నాలుగోరోజునే 'డిశ్చార్జ్' చేశారు.

లావణ్య పట్ల తన కప్పుడు కలిగిన భావాన్ని ప్రేమ అంటారో, లేదో తెలీదు గాని తరవాత మాత్రం తనెన్నడూ అలాటి బుద్ధితక్కువ పని చెయ్యలేదు. తన అర్హతకు తగని యల్డీసీ హోదాలో, తన హోదాకి తగిన కట్నంతో వచ్చిన అమ్మాయిని ముచ్చటగా పెళ్ళాడేశాడు. అంచేత తను లావణ్య మెమొరీని అంతలా

ప్రెజర్ చేస్తోంటః

శ్రీనివాసమూర్తి మెల్లిగా తలెత్తాడు. అతని చేతిలో చెయి కలిపి మెల్లిగా నడుచుకుంటూ వస్తోంది లావణ్య. తనకేసి చూస్తుందేమోనని మెల్లిగా అటేచూస్తూ నిలబడ్డాడు శ్రీనివాసమూర్తి. లావణ్య వస్తోంది. కాని ఆమె వైఖరి చూస్తే అసలెవరికేసీ చూసేలా కనపడలేదు.

నడుస్తూ నడుస్తూ అతను కొంచెం వంగి మెల్లిగా లావణ్య చెవిలో ఏదో వూదాడు. లావణ్య సిగ్గుతో మొగ్గయి మెల్లిగా అతని చేతిమీద గిల్లింది ఏదో అంటూ. శ్రీనివాసమూర్తికి లావణ్య "యూ నాటీ" అంటోందా అనిపించింది.

శ్రీనివాసమూర్తికి ఈసారి చిరాకేసింది. ఛీ! ఛీ! ఎంత చదువుకున్నా ఈ ఆడవాళ్ళకి సిగ్గులేదు. లేకపోతే ఆ సిగ్గుపడడవేవిటి? మగాడి సాన్నిధ్యంలో కొబ్బరికాయ దొరికిన కోతిలా ఆ పులకరించిపోవడవేవిటి? "ఫన్‌టాస్టిక్" అనుకున్నాడు. ★




అనంతా ఫైనాన్స్ కార్పోరేషన్ (రిజిష్టర్డు నెం-1472)

మండపేట – 533308.

రూ. 35,000 లు. గెలవండి!

ఆల్ కరెక్టుకు రూ. 20,000 లు
1, 2, తప్పులకు రూ. 10,000 లు
మినీ కూపను ఆల్ కరెక్టుకు రూ. 5,000 లు

● ప్రవేశ రుసుము : 1 కూపను రూ. 1/–; 10 కూపన్లు రూ. 5/–; 20 కూపన్లు రూ. 8/–.

★ ప్రతీ పది కూపన్లకు ఒక మినీ కూపను ఉచితం [మినీ కూపను 1, 2, 3, 4, 5 ప్రశ్నలు ఆల్ కరెక్టుకు మాత్రమే]

● ముగింపు తేదీ : 5-4-77 కి సొల్యూషన్ : 10-4-77 'ఆంధ్రజ్యోతి' డైలీలో

| | | | | |
|---|---|---|---|---|
| 1 | రా | | | డు |
| 2 | | గు | డు | ■ |
| 3 | | యు | వు | ■ |
| 4 | అ | | ■ | ■ |
| 5 | తు | పా | | ■ |
| 6 | | త్ర | ము | ■ |
| 7 | అ | | | లు |
| 8 | | క్తి | ■ | ■ |

ఆధారములు : 1. రామాయణ మహా గ్రంథంలో ముఖ్య పాత్ర ఇతనిదే యనవచ్చును– [రావణుడు/రాఘవుడు] 2. దీనికలవాటు పడిన వారిని సాధారణంగా నమ్మలేము– [వాగుడు / తాగుడు] 3. ఇది మనకు ప్రాణాధారమైనది– [వాయువు / ఆయువు] 4. తీవ్రమైన బాధ కలిగినపుడు సాధారణంగా రోగి ఇలా అంటూ మూల్గుతాడు– [అబ్బా / అమ్మా] 5. దీని దెబ్బ అంటే అందరికీ భయమే– [తుపాకి / తుపాను] 6. జ్ఞానేంద్రియములలో ఒకటి– [నేత్రము/శ్రోత్రము] 7. అమృతమును సాధించుటకు వీరు పాల సముద్రమును మధించిరట– [అసురులు / అమరులు] 8. ఇది కలవారు దేనినైనా సాధంచగలరు– [యుక్తి/శక్తి].

ముఖ్య నిబంధనలు : 1] ఆధారముల సహాయంతో ఖాళీ గడులందు లోపించిన అక్షరములను పూరించి తెల్ల కాగితముపై వ్రాసి పంపండి. 2] ప్రవేశ రుసుము పై విధముగా 'మనియార్డరు' ద్వారాగాని [లేదా] క్రాస్ చేయని I. P. O. ద్వారా గాని పంపాలి. 3] మీ కూపన్లతో 'మనియార్డరు' కట్టిన M. O. రశీదు [లేదా] క్రాస్ చేయని I. P. O. గాని తప్పక జతపర్చి పంపాలి. 4] మనియార్డరు కట్టిన M. O. రశీదు [లేదా] క్రాస్ చేయని I. P. O. లను జతపర్చని, ముగింపు తేదీ దాటిన తర్వాత వచ్చునట్టి కూపన్లు ఈ పోటీకి ఎంతమాత్రమూ పరిశీలించబడవు. 5] తెల్ల కాగితముపై ఒకరు ఎన్ని [వందలు, వేలు] కూపనులైనా వ్రాసి పంపవచ్చును. ఒకరే ఎన్ని బహుమతులైనా పొందవచ్చును. 6] ఒకరి కంటె ఎక్కువమంది విజేతలున్న బహుమతుల మొత్తం సమంగా పంచబడును. 7] స్టేట్ బ్యాంకు లాకర్సులో సీలు చేయబడిన కీ సొల్యూషన్‌తో సరిపోలని ప్రతీ మాటా ఒక తప్పుగా లెక్కించబడును. 8] విజేతల లిస్టు, పోటీ నెం-11 ప్రవేశ పత్రాలకై సొంత చిరునామాగల 25 పైసలు కవరును మీ కూపన్లతోపాటు తప్పక జతపర్చి పంపండి. 9] మీ కూపన్లు, మనియార్డర్లు, క్రాస్ చేయని I. P. O. లు ఈ దిగువ అడ్రసుకే పంపండి.

**M/s ANANTHA FINANCE CORPORATION [Poty No-10]**

MANDAPETA-533'308, E. G. Dt., [A. P.]